పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 19, 2019.

జిల్లాలో బాల్య వివాహాలు, బాలలతో భిక్షాటన, బాల కార్మికులు, బాలికలపై లైంగిక వేధింపులు నిర్మూలించి బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దాలని జాయింట్" కలక్టర్-2 సీహెచ్.సత్తిబాబు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. శనివారంనాడు కలక్టరేట్‌లోని జాయింట్ కలక్టర్-2 ఛాంబరులో చైల్డ్ లైన్ (1098) ఎడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ-2 సీహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు సంభవించినపుడు సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామస్థాయి మరియు మండల స్థాయిలోబాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసే విధంగా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలని జేసీ-2 సూచించారు. పి.డి. డిఆర్‌డిఎ, పిడి డ్వామా వారి పరిధిలో వున్న ఐకెపి లీడర్స్ సాధికార మిత్రాలకు ప్రతీనెల సమావేశాలు నిర్వహించి గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ నిర్వహణలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు ఏఏ కార్యక్రమాలకు సహకారమివ్వాలనే అంశాలపై జేసీ-2 సత్తిబాబు వివరించారు. అదేవిధంగా చైల్డ్ లైన్ (1098) మరియు బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై వివిధ పోస్టర్స్, హోర్డింగ్స్ బస్‌స్టాండ్స్, రైల్వేస్టేషన్స్, పబ్లిక్ ప్రదేశాల్లో, హైవేల మీద మండల హెడ్‌క్వార్టర్స్‌లలో ఏర్పాటు చేసే విధంగా సంబంధిత మున్సిపల్ కమీషనర్లకు ఆయన ఆదేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరక్టర్ డి.సుఖ జీవన్‌బాబు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మణెమ్మ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్.వెంకటరావు, డిఇఓ ఎస్.అబ్రహం, సర్వశిక్షాభియాన్ పి.ఓ ఎమ్.శేషగిరిరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.ఎస్.ఆర్.మూర్తి, పి.శ్రీనివాస్ లేబర్ డిపార్ట్‌మెంట్," పద్మావతి, చైర్ పర్సన్, బాలల సంక్షేమ సమితి, పోలీస్,రైల్వే పోలీస్, ఎపిఎస్ఆర్‌టిసి, జియం, రవి కుమార్, వరల్డ్ విజన్ కో-ఆర్డినేటర్ ఆరళ్ ప్రకాష్, పారా స్వచ్ఛంద సంస్థ పాదర్ విగ్నేష్, సాస్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ వై.పద్మావతి, ఎఎస్‌డిఎస్ ప్రతినిథి సి. రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే